జీపీఏలకు ఆప్షన్లు

- ధరణిలో కొత్త విండో... అందుబాటులోకి తెచ్చిన సర్కార్
- ఇక బేఫికర్... పెండింగ్ కేసుల పరిష్కారం వేగవంతం
- సమర్థంగా ట్రిబ్యునళ్లు
- పార్ట్-బి భూములపై చర్యలు షురూ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ధరణిలో మరిన్ని ఆప్షన్లను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. పెండింగ్ మ్యుటేషన్లు, పార్ట్-బి భూముల పరిష్కారం, పెండింగ్ దస్త్రాల పరిష్కారానికి ప్రభుత్వం కలెక్టర్లకు నిర్ధిష్ట గడువును నిర్దేశించింది. దీంతో కలెక్టర్లు వేగంగా పరిష్కార చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 60 రోజుల్లో సమస్యల నివారణ, పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటూ తహశీల్దార్లకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. దీంతో రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న 5.10 లక్షల పెండింగ్ మ్యుటేషన్లు, 17లక్షల ఎకరాలకు చెందిన పార్ట్-బి భూముల సమస్యలు, 76వేలకు పైగా భూ బదిలీ నిషేధిత కేసుల వంటి వాటిపై కలెక్టర్లు వేగవతంగా చర్యలు తీసుకుంటున్నారు.

ఇక తాజాగా జీపీఏ (జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ)లను ధరణి పోర్టల్‌లో అందుబాటులోకి తెచ్చింది. రియల్టర్లు సహజంగా సాగు భూములు కొనుగోలు చేసి యథాతథంగా, లేదంటే ప్లాట్లుగా లే అవుట్లు వేసి విక్రయిస్తుంటారు. ఇందుకు భూ యజమానిగా ఉన్న రైతుల నుంచి ఏజీపీఏ, జీపీఏ చేసుకొని ఇతరులకు విక్రయిస్తారు. అయితే వీటికి ధరణి పోర్టల్ వచ్చినప్పటి నుంచీ ఇబ్బందులు రావడంతో ఆప్షన్లు లేక నిల్చిపోయాయి. గతంలో జీపీఏ చేసుకున్న యజమానులు తిరిగి రైతుతో సంతకం చేయించాలనే నిబంధన పెడితే ఇబ్బందులొస్తాయని భావించిన ప్రభుత్వం ధరణిలో జీపీఏ, ఏజీపీఏ ఆప్షన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే 1 శాతం స్టాంపు డ్యూటీ కట్టి చేయించుకున్న ఏజీపీఏ, జీపీఏలకు యాజమాన్య హక్కులు, పాస్ పుస్తకాలు ఇవ్వరు. అంతే కాకుండా వారి పేర్లు రికార్డుల్లో నమోదు కావు. దీంతో ధరణిలో ఇవి కనిపించలేదు. దీంతో మ్యుటేషన్లు చేయించుకునే అవకాశం జీపీఏ హోల్డర్లకు దక్కకుండా పోయాయి. పాత జీపీఏలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మాత్రమే కనిపిస్తాయి. దీంతో ధరణిలో పాత యజమానులే ఉండటంతో మరోసారి విక్రయించుకుంటే అడ్డుకునే అవకాశం తహశీల్దార్లకు లేకుండా పోయింది. దీంతో ప్రభుత్వం గురువారం నుంచి జీపీఏ హోల్డర్లకు రక్షణ కల్పిస్తూ వారికి రిజిస్ట్రేషన్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. ధరణి లో జీపీఏ రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించారు.

పొరులు సిటిజన్ లాగినల్‌లో ధరణిలో ఎంటర్ కావాలి. డాష్‌బోర్డుపై రిజిస్ట్రేషన్ ఆఫ్ జీపీఏ పై క్లిక్ చేయాలి. పూర్తి వివరాలు ఎంటర్ చేసిన తర్వాత 'ఈ-చలాన్' డౌన్‌లోడ్ చేసుకుని నిర్దేశిత రుసుములను ఆన్‌లైన్‌లో చెల్లించాలి. ఆ తర్వాత ట్రాన్సాక్షన్ సమ్మరీ రిపోర్టు తీసుకొని, స్లాట్ ను బుక్ చేసుకోవాలి. స్లాట్ సమయానికి తహశీల్దార్ కార్యాల యానికి చేరుకొని రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి. ఈ మేరకు ప్రభుత్వం ధరణి లో జీపీఏ సేవలను ధరణిలో అందుబాటులో ఉంచింది.

వేగంగా కేసుల పరిష్కారం

కలెక్టర్ల నేతృత్వంలోని ట్రిబ్యునళ్లు సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. గతంలో తహశీల్దార్, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్ నేతృత్వంలోని కోర్టులను రద్దు చేసిన ప్రభుత్వం జిల్లాకో ట్రిబ్యునల్‌ను కలెక్టర్ల నేతృత్వంలో ఏర్పాటుచేసి ఒక్కో జిల్లాకు 1000 కేసులు అప్పగించారు. ఆర్వోఆర్ చట్టం 2020లో తీసుకున్న విప్లవాత్మక సంస్కరణల్లో భాగంగా రాష్ట్రంలోని రెవెన్యూ కోర్టులు పూర్తిగా రద్దయ్యాయి. ఏళ్ల తరబడి తేలకుండా రెవెన్యూ కోర్టుల్లో మగ్గుతున్న వ్యాజ్యాలు, క్షేత్ర స్థాయిలోని భూ వివాదాల పరిష్కారం ట్రిబ్యునళ్ల పరిధిలోకి వెళ్లాయి. రెవెన్యూ కోర్టుల స్థానంలో ల్యాండ్ ట్రిబ్యునళ్లు పని చేస్తున్నాయి. జిల్లాకో ట్రిబ్యునల్ చొప్పున రాష్ట్రంలోని 33 జిల్లాల్లో వీటిని ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు భూ యాజమాన్య హక్కుల కల్పన చట్టం కింద తహశీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లు రెవెన్యూ కోర్టులను నిర్వహించారు. ఆ తర్వాత ఈ తీర్పులపై భూ పరిపాలన కమిషనర్ వరకు అప్పీళ్లకు అవకాశం ఉండేది. ఇప్పటివరకు తహశీల్దార్‌ల వద్ద కోర్టుల్లో 21,225 కేసులు, ఆర్డీవోల వద్ద 13,875 కేసులు, సంయుక్త కలెక్టర్ల వద్ద 6,755 కేసులు, హైకోర్టులో 2,575 కేసులు సుప్రీంకోర్టులో 6, పార్ట్-బి భూముల వివాదాలు 1.05 లక్షలుగా ఉన్నాయని గుర్తించారు. ఇవన్నీ ఇకపై ట్రిబ్యునల్ చేతుల్లోకి పోనున్నాయి. తహశీల్దార్, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్ల నేతృత్వంలో నడిచే రెవెన్యూ కోర్టుల రద్దు నాటికి 16,137 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో ఆర్వోఆర్‌కు చెందిన 12 వేలు, టెనెన్సీ 316, ఇనామ్ అబాలిషన్ 1138, భూదాన్ 12, పీవోటి 728, భూ ఆక్రమణలు 30, ఇతర కేసులు1301 ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గతంలో సేకరించిన ప్రాథమిక వివరాల మేరకు సివిల్ కోర్టుల్లో వివాదాలున్న భూములు 1,11,285 ఎకరాలుగా ఉన్నాయి. రెవెన్యూ కోర్టుల్లో 41,961 ఎకరాలకు చెందిన భూముల వివాదాలు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తించారు. భూ బదలాయింపు నిషేధ చట్టం (పీఓటి) వివాదాల భూములు 95214 ఎకరాలు, కుటుంబ, సర్వే రద్దు బదల్ వివాదాలు 2,74,697 ఎకరాలుగా తేల్చారు. ఇతర వివాదాలు 3,98,295 ఎకరాలకు చెందినవిగా గుర్తించారు.

కొత్తగా 169 మందికి పాజిటివ్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో మరో 169 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి. గురువారం నమోదైన కొత్త కేసులను కలుపుకుంటే రాష్ట్రంలో ఇప్పటి వరకు నమోదైన పాజిటివ్ కేసుల సంఖ్య 2,95,270కు చేరింది. కరోనా తో చికిత్స పొందుతున్న 189 మంది కోలుకోవడంతో వారిని డిశ్చార్జి చేశారు. దీంతో ఇప్పటి వరకు రాష్ట్రం లో డిశ్చార్జి అయిన వారి సంఖ్య 2,91,699కు చేరింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 1,964 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఇందులో 780 మంది హోం క్వారంటైన్, ఐసోలేషన్ కేంద్రాల్లో చికిత్స పొందుతున్నారు. మిగతా వారు వివిధ ప్రభుత్వ, ప్రయివేటు కోవిడ్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం 37,387 మందికి కరోనా నిర్ధారణా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 80,34,038 మందికి కరోనా నిర్ధారణా పరీక్షలు చేశారు.

దక్షిణ మధ్య రైల్వే

మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia

దమ రైల్వే యొక్క టెండర్ల ప్రకటనల యొక్క వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చు.

టెండరు ప్రకటన నెం.:5-సిడబ్ల్యుఎంఎల్ జిడిఆర్‌బికె-ఇటిఇఎన్‌డి-2020-21 తేది: 02.02.2021 PUB/0078

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు చీఫ్ వర్క్ షాప్ మేనేజర్/ఎల్‌జిడిఎస్ వారు **టెండర్ నెం. 5-సిడబ్ల్యుఎంఎల్‌జిడిఆర్‌బికె-ఇటిఇఎన్‌డి-2020-21 తేది:02-02-2021** పై **ఇ-టెండర్లు** ఆహ్వానిస్తున్నారు. ముగింపు తేది:05-03-2021 న 15.00 గం.లు బిడ్డర్లు వారి ఒరిజినల్/సవరించిన బిడ్డను ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే సమర్పించవలసి ఉంటుంది. ఈ టెండర్‌పై మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు అట్టి మాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడితే పరిశీలించడం జరగదు. కాంట్రాక్టర్లు నెట్‌బ్యాంకింగ్, డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్ మొదలగు వంటి ఐఆర్‌ఇపిఎస్ పోర్టల్‌పై లభించే అన్‌లైన్ చెల్లింపు పద్ధతుల ద్వారా మాత్రమే టెండరు డాక్యుమెంట్ ధర నిమిత్తం ఈ టెండర్ పై చెల్లింపులు చేయుటకు అనుమతించబడుతారు. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్కు, డిపాజిట్ రశీదులు, ఎస్‌డిఆర్ మొదలగు వాటి ద్వారా మాన్యువల్ చెల్లింపులు అనుమతించబడవు.

క్ర.సం.1 టెండరు నెం.: 5-సిడబ్ల్యుఎంఎల్ జిడిఆర్‌బికె-ఇటిఇఎన్‌డి-2020-21 పని వివరాలు: రైల్ బోగి కార్ఖాన, యాధిర్, కర్నాటక, దమ రైల్వే వద్ద బోగి ఫ్రేముల యొక్క ఎక్స్ తయారీ, షాట్ బ్లాస్టింగ్ మరియు పెయింటింగ్.

పరిమాణం:450 నెం.లు, పూర్తి చేయు కాలం: 12నెలలు. అంచనా విలువ:రూ. 18,60,300/- (పద్దెనిమిది లక్షల అరవై వేల మూడువందల రూపాయలు మాత్రమే). ముగింపు తేది:05.03.2021 15.00 గం.ల వద్ద.

2. టెండరు యొక్క పూర్తి వివరాలు చూడుటకు నోటీసు బోర్డు ఉంచే ప్రదేశం తదుపరి టెండరు షరతులు/వివరాల కొరకు (టెండర్ డాక్యుమెంట్‌లో లభిస్తాయి.) మరియు టెండరు డాక్యుమెంట్లు సవరణ డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి మా వెబ్‌సైట్ http://www.ireps.gov.in దర్శించండి.

చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, లాలాగూడ, సికింద్రాబాద్

బిఇబి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ లిమిటెడ్

6-3-1112, 3వ & 4వ అంతస్తు, ఎబిఆర్ టవర్స్, బేగంపేట, హైదరాబాదు-500 016.
ఫోన్: 040-2337 2522
ఫ్యాక్స్: 040 - 2332 2385
ఇ-మెయిల్
investorservices@b2bsoftech.com
www.b2bsoftech.com
CIN: L72200TG1994PLC018351

ప్రకటన

ఇందు మూలముగా తెలియ జేయునది ఏమనగా సెబి రెగ్యులేషన్స్ 2015, రెగ్యులేషన్ 29(1)(ఎ) అనుసరించి (విధులు మరియు బయలు పరుచుటకు కావలసిన అవసరాల జాబితా) గడచిన తేది: 31 డిసెంబర్ 2020తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కొలమునకు, కంపెనీవారి ఆడిట్ చేయబడని ఆర్థిక ఫలితములను పరిశీలించి నమోదు చేయుటకుగాను శుక్రవారం అనగా తేది: 12 ఫిబ్రవరి 2021న, మ॥01.00 గం॥లకు బి2బి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ లిమిటెడ్, 6-3-1112, 3వ అంతస్తు, ఎబిఆర్ టవర్స్, వెస్ట్‌సైడ్ షోరూం వెనుక, సోమాజిగూడ సర్కిల్ దగ్గర, బేగంపేట, హైదరాబాదు-500 016 నందు బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం జరుగనున్నది. ఈ వివరములు కంపెనీ వెబ్‌సైట్ అయిన www.b2bsoftech.com యందు పెట్టుబడిదారుల విభాగంలో కలవు మరియు కంపెనీ షేర్లు జాబితా పొందువరచబడిన వెబ్‌సైట్ www.bseindia.com నందు కూడా లభ్యమగును.

బి2బి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ తరపున
సం/-
వి బాల సుబ్రమణ్యం
ఎక్జిక్యూటివ్ డైరెక్టర్
DIN. 06399503

స్థలం: హైదరాబాద్
తేది: 04/02/2021

బహిరంగ ఇ-టెండరు ప్రకటన నెం. బి/ఇ.29/టిఆర్‌డి/టెండర్/11 (2020-21), తేది: 02.02.2021 PUB/0079

దిగువ సంతకందారుచే దిగువ పనుల కొరకు ఐఆర్‌ఇపిఎస్‌లో టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

క్ర.సం.1 టెండరు నెం.: బి/ఇ.29/టిఆర్‌డి/టెండర్/11 (2020-21) పని వివరాలు: విజయవాడ డివిజన్: విజయవాడ డివిజన్ యొక్క కాకినాడ పోర్టు వద్ద కామన్ మెయిన్ లైన్ మరియు వెస్ట్ లూప్ లైన్ మధ్య క్రాస్ ఓవర్‌పై ట్రాంపే ఓహెచ్ఇ ఏర్పాటు చేయుట మరియు కెవిఎస్‌ఎల్, ఎన్‌ఎస్‌ఎల్ & సిఐఎల్ యొక్క సైడింగ్ మరియు కాకినాడ పోర్టు రైల్వే స్టేషన్ (సికెఎ) మధ్య ప్రతిపాదిత రెండవ కామన్ లీడ్ లైన్ కొరకు 25 కెవి కన్వెన్షనల్ టైప్-రెగ్యులేటెడ్ ఓహెచ్ఇ ఏర్పాటు చేయుట.

పూర్తిచేయు కాలం:12 నెలలు. సుమారు విలువ (రూ):1,44,09,503/- ఐయానా సొమ్ము దరావతు (రూ):0 టెండరు ఫారం ధర (రూ): 0

ముగింపు తేది: 26.02.2021. 15.00 గం.ల వద్ద

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ టిఆర్‌డి/ విజయవాడ

A0116

తదుపరి టెండరు షరతులు/వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

నిబంధనలకు విరుద్ధంగా ప్రి ప్రైమరీ తరగతులు

- విద్యాశాఖ అనుమతి తీసుకోకుండానే నిర్వహణ
- కోవిడ్ జాగ్రత్తలను పట్టించుకోని యాజమాన్యాలు
- మాస్కులు లేకుండానే విద్యార్థులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఈ విద్యా సంవత్సరంలో 10 నెలల మూసివేత తర్వాత ఫిబ్రవరి 1 నుంచి 9వ తరగతి, ఆ పైతరగతుల విద్యార్థులకే ప్రత్యక్ష బోధనకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇదే అదనుగా కొన్ని పాఠశాలలు యాజమాన్యాలు ప్రాథమిక తరగతుల విద్యార్థులకు క్లాసులు ప్రారంభించాయి. ఫీజులు వసూలు చేసేందుకే విద్యాశాఖ అనుమతి లేకున్నా... కోవిడ్-19 నిబంధనలు తుంగలో తొక్కి ప్రాథమిక విద్యార్థులకు కూడా పాఠశాలలను తెరిచారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ బెడద రాష్ట్ర వ్యాప్తంగా ఒకటి రెండు చోట్ల ఉండగా... రాజధాని నగరం హైదరాబాద్‌లో ఎక్కువగా ఉంది. విద్యాశాఖ నుంచి అనుమతి తీసుకోకుండానే ప్రి ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. తరగతుల నిర్వహణ లో కనీసం కోవిడ్ నిబంధనలు పాటించని పరిస్థితులు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌లోని కొన్ని పాఠశాలలు 1 నుంచి 8 తరగతుల వరకు విద్యార్థులకూ ఫిజికల్ బోధన ప్రారంభించినట్లు విద్యాశాఖకు ఫిర్యాదులు వస్తున్నాయి. పసిపిల్లల ప్రాణాలతో కొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు చెలగాటమాడుతున్నాయి. పాఠశాలకు వచ్చిన చిన్నారి విద్యార్థుల్లో చాలామందికి మాస్కులు లేవు. భౌతికదూరం కూడా పాటించడం లేదు. కేవలం కాసులు దండుకోవడం కోసమే పాఠశాలలను తెరుస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఇప్పటికీ తెలంగాణలో వందల సంఖ్యలో కరోనా పాజిటివ్ కేసులు నమోదవుతూనే ఉన్నాయి. 18 ఏళ్లలోపు పిల్లలకు కరోనా వ్యాక్సినేషన్ అందుబాటులోకి రాలేదు. ఈ పరిస్థితుల్లో ప్రి ప్రైమరీ విద్యార్థులకు తరగతులు నిర్వహించడమంటే చిన్నారుల ప్రాణాలతో చెలగాటమేనని విద్యార్థి సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రి ప్రైమరీ తరగతులకు కూడా పాఠశాలలు తెరిచామని యాజమాన్యాలు చెప్పగానే తల్లిదండ్రులు కూడా పిల్లలను పంపడం కూడా సరికాదని విద్యావేత్తలు అంటున్నారు. నిబంధనలను ఉల్లంఘించి ప్రిప్రైమరీ తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖను విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా (1) శ్రీ కళ్యాణ్ చక్రవర్తి నందమూరి (తండ్రి స్వర్గీయ శ్రీ ఎన్. త్రివిక్రమరావు) మరియు (2) శ్రీమతి సత్యలావణ్య నందమూరి (భర్త కళ్యాణ్ చక్రవర్తి నందమూరి), ఇరువురి నివాసం 502, హ్యాంగింగ్ గార్డెన్స్ మిథాలి నగర్ కాలనీ, రోడ్డు నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్- 500 034, తెలంగాణ వారు దిగువ వ్రాయబడిన షెడ్యూలులో మరింత వివరంగా పేర్కొనబడిన ఆవరణలు (ఇకమీదట "సదరు ఆవరణలు" గా పిలువబడును) యొక్క అమ్మకం కొరకు మా క్లయింటుతో చర్చలు కొనసాగిస్తున్నారు.

అమ్మకం, ఎక్స్ఛేంజ్, తనఖా, చార్జీ, బహుమతి, ట్రస్ట్, మెయింటనన్స్, వారసత్వం, స్వాధీనత, లీజు, టెనెన్సీ, లీన్, ఎన్‌కంబ్రెన్స్, వాటా, లైసెన్స్, ఈజ్‌మెంట్ లేదా ఏదేని ట్రస్ట్ క్రింద బెనిఫిషల్ హక్కు/ అనక్తి, ఏదేని ఒప్పందం క్రింద లేదా ప్రింప్షన్ లేదా ప్రిస్క్రిప్షన్, హక్కు లేదా ఇతర డిపోజిషన్ లేదా ఏదేని కోర్టు లేదా అథారిటీచే జారీచేయబడిన ఏదేని డిక్రీ, ఆర్డర్ లేదా అవార్డు క్రింద లేదా ఇతరత్ర ఏవిధంగానైనా క్లెయిం చేయుట ద్వారా సదరు ఆవరణలు దాని యొక్క ఏదేని భాగానికి సంబంధించి ఏదేని క్లెయిం కలిగిన వ్యక్తులందరికి ఇందుమూలముగా కోరబడునది ఏమనగా ప్రచురణ తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజుల కాలవ్యవధి లోపు రేడిమనీ మాన్షన్, 43, పీర్‌నారీమన్ రోడ్డు, ఫోర్ట్, ముంబాయి- 400001 వద్ద కార్యాలయం గల దిగువ సంతకందారుకు సంబంధిత మద్దతు దస్తావేజులతో పాటు వ్రాతపూర్వకంగా తెలియజేయవలెను. లేనట్లయితే అట్టి వ్యక్తి/లు యొక్క క్లెయింలు తిరస్కరించబడినట్లుగా మరియు / లేదా పరిత్యగించబడినట్లుగా భావించబడుతుంది.

పై షెడ్యూళ్లు దిగువ దానికి రిఫర్ చేయబడినది

(సదరు ఆవరణల యొక్క వివరణ)

రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్ జిల్లా, తెలంగాణ వద్ద ఉన్న (ఎ) సర్వే నెం. 168 (షేకోపేట గ్రామం యొక్క పాత సర్వే నెం. 129) యొక్క భాగంలో మున్సిపల్ నెం. 8-2-332/1/డి (పాత ప్లాట్ నెం. 2 కలిగిన 401 చ.గ.ల విస్తీర్ణం మరియు (బి) మున్సిపల్ నెం. 8-2-332 కలిగిన 4166.83చ.గ.ల విస్తీర్ణం, ల్యాండ్ పార్సల్స్ పై నిర్మించబడి, "ఆదిత్య లైఫ్ స్టైల్" గా పిలవబడే నివాస సముదాయంలో 3వ అంతస్తుపై నెం.405 (ఫ్లాట్ నెం. ఇ-4 గా కూడా పేర్కొనబడును) విస్తీర్ణం 4043 చ.అడుగులు (నిర్మిత విస్తీర్ణం) కలిగిన నివాస ప్లాట్‌తో పాటు (i) భవనం యొక్క 4(నాలుగు) కారు పార్కింగ్‌స్లాట్‌లు (లెవెల్ "0" రెండు కారు పార్కింగ్ స్లాట్‌లు మరియు లెవెల్ "1 లో రెండు పార్కింగ్ స్లాట్‌లు మరియు (ii) (ఎ) 401 చ.గ.ల విస్తీర్ణంతో సర్వే నెం. 168 (షేకోపేట గ్రామం యొక్క పాత సర్వే నెం. 129) యొక్క భాగంలో మున్సిపల్ నెం. 8-2-332/1/డి (పాత ప్లాట్ నెం. 2) కలిగిన భూమి మరియు (బి) 4166.83చ.గ.ల విస్తీర్ణంతో మున్సిపల్ నెం. 8-2-332 కలిగిన భూమి మొత్తం 4567.83చ.గ.ల విస్తీర్ణం గల భూమిలో 170.18చ.గ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్య వాటా.

6వ రోజు ఫిబ్రవరి, 2021.

కంగా మరియు కంపెనీ
సం/-
(ప్రీతి ఎం. మెహత)
భాగస్వామి
అడ్వకేట్స్ అండ్ సొలిసిటర్స్

పీఈటీ, పీడీ పోస్టులు భర్తీ చేయాలి

- మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పీఈటీ, పీడీ పోస్టులను భర్తీ చేయాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డిని తెలంగాణ నిరుద్యోగ, ప్రైవేట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మాదగోని సైదులు శుక్రవారం మంత్రికి వినతిపత్రం సమర్పించారు. అదే విధంగా కార్పొరేట్ కళాశాలల్లో అక్రమ ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఇంటర్‌బోర్డుకు వినతిపత్రం సమర్పించింది. లాక్‌డౌన్ అనంతరం ఇటీవల ప్రారంభమైన విద్యాసంస్థలు.. విద్యార్థులు హాస్టళ్లలో లేని సమయాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటున్నాయని నాయకులు మండిపడ్డారు. కళాశాలతో సహా హాస్టల్ ఫీజును.. మొత్తం విద్యా సంవత్సరానికి చెల్లించాలంటూ పిల్లలపై ఒత్తిడి తెస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. తక్షణమే ఆయా కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని బోర్డుకు విజ్ఞప్తి చేశారు. కాగా ఈనెల 12 నుంచి పీజీ విద్యార్థుల సెమిస్టర్ పరీక్షల దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో హాస్టళ్లను వెంటనే ప్రారంభించాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది.

10న వెటర్నరీ అసిస్టెంట్ల సర్టిఫికెట్ల పరిశీలన

హైదరాబాద్, ఆంధ్రప్రభ : పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీలో వెటర్నరీ అసిస్టెంట్ నియామకాల కోసం ఈనెల 10న అభ్యర్థులకు సర్టిఫికెట్ పరిశీలన చేయనున్నట్లు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. నాంపల్లిలోని టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో ఈ వెరిఫికేషన్ ఉండనుంది. మరిన్ని వివరాలకు అభ్యర్థులు సంస్థ వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపింది. అదేవిధంగా... యూనివర్సిటీలోని ల్యాబ్ టెక్నిషియన్, వెటర్నరీ అసిస్టెంట్ పోస్టుల రాత పరీక్షల్లో మెరిట్ సాధించిన అభ్యర్థుల జాబితాను వెబ్‌సైట్‌లో పొందుపరిచామని కమిషన్ పేర్కొంది.

తెలంగాణ ప్రభుత్వము
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ వారి కార్యాలయం, రంగారెడ్డి జిల్లా.

నం. ఇ1-3/ప్రొక్యూర్/2021 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన** తేది: 04.02.2021

దిగువ సంతకందారునిచే ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా వివిధ నిధుల క్రింద బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనుల కొరకు నమోదిత కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడినవి. పనుల సంఖ్య: 1, పని వ్యయం: రూ.2.6 లక్షలు. బిడ్ సమర్పించుట ప్రారంభ తేది: 06.02.2021న మ.గం.12.00 లు. బిడ్ సమర్పించుట ముగింపు తేది: 09.02.2021న సా.గం.04.00 లు. టర్న్ బిడ్ తెరుచు తేదీ: 09.02.2021న సా.గం.04.01 లకు. ఎల్ 1 పార్టీ నెం.9121106496. పని యొక్క వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ tender.telangana.gov.in చూడగలరు.

సం/- కమిషనర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్

Ro.No.9117-PP/CL/Advt/1/2020-21, Dt: 05.02.2021

డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డికి అరుదైన పురస్కారం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఎండోస్కోపిక్ చికిత్సల్లో విశేష కృషి చేస్తున్న ప్రముఖ జీర్ణకోశనిపుణులు, ఏషియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ ఆసుపత్రుల ఛైర్మన్ డాక్టర్ డీ. నాగేశ్వరరెడ్డికి అరుదైన పురస్కారం లభించింది. అమెరికన్ సొసైటీ ఫర్ గ్యాస్ట్రోఇంటెస్టినల్ ఎండోస్కోపీ (ఏఎన్‌జీఈ)సంస్థ ప్రదానం చేసే రుడాల్ఫ్ వీ. షిండ్లర్ అవార్డు వరించింది. క్రిస్టల్ అవార్డుల్లో భాగమైన దీన్ని అందుకోవడం గర్వంగా ఉందని డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ అవార్డులను ఆరంభించినప్పటి నుంచి ఎండోస్కోపీలో ఉద్దండులను ఎంతో మందిని చూశానని, తానూ వారిలో ఒకడిని కావడంతో తన కల నెరవేరినట్లయిందన్నారు.

రైతుల నిరసనలు ఇంకెందుకు?

- ఒక్క ఫోన్‌కాల్ దూరమని ప్రధాని అన్నారు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఢిల్లీలో జరుగుతున్న రైతు ఆందోళనలపై బీజేపీ నేత విజయశాంతి స్పందించారు. రిపబ్లిక్ డే ఘటనల వరకూ కేంద్రం రైతులతో చర్చలు కొనసాగించిందని గుర్తు చేశారు. చర్చలకు ఒక్క ఫోన్ కాల్‌తో అందుబాటులో ఉంటామని ప్రధాని సానుకూల దృక్పథంతో స్పందిస్తే రైతు సంఘాల నాయకులు మాత్రం వెనక్కి తగ్గుతారా? లేదా గద్దె దిగుతారా? అని రాజకీయ శత్రువుల్లా మాట్లాడటం శోచనీయమని విజయశాంతి వ్యాఖ్యానించారు. ఇవి రైతు సంఘాల నేతల మాటలా? లేదా వెనక నుంచి ప్రేరేపిత విరోధులు అనిపిస్తున్నారా? అని దేశ ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు. జనవరి 26న జరిగిన పరిణామాల ద్వారా సమస్య ఇంకా ఇలాంటి ప్రకటనలవల్ల జటిలమవుతూ వస్తుంది కానీ పరిష్కారానికి దోహదపడటం లేదని రైతు సంఘాల నేతలు అర్థం చేసుకోవాలని హితవు పలికారు. అంతర్జాతీయ స్థాయి వ్యక్తులు కొందరు ఏ ప్రోద్బలంతో దేశ అంతర్గత అంశంపై ఇంత అక్కరపెట్టి ట్విట్టర్ పోస్టింగులకు తెగబడుతున్నారో ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు.

ఏఐ సంవత్సరంగా 2020

- ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్
- తెలంగాణ ఫ్యూచర్ స్కిల్స్ ఫ్రేమ్ ప్లాట్‌ఫాం ఆవిష్కరణ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంవత్సరంగా 2020 నిలిచిపోతుందని ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్ వ్యాఖ్యానించారు. ఏఐ లో నైపుణ్యాల మెరుగుదల ఈ ఏడాది కూడా కొనసాగుతుందని, పరిశ్రమలు, విద్యాసంస్థల్లో ఈ అధ్యయనం కొనసాగనుందని చెప్పారు. నాస్కామ్, తెలంగాణ ఉన్నత విద్యామండలి, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సంయుక్తంగా రూపొందించిన తెలంగాణ ఫ్యూచర్ స్కిల్స్ ఫ్రైమ్ ప్లాట్‌ఫాం ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది.